# జనపదం
J A N A P A D H A M

హైదరాబాద్ | శుక్రవారం 18 అక్టోబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 130

తెలుగు దినపత్రిక


## మిస్ ఇండియా నిఖిత పోర్వాల్

- మిస్ వరల్డ్ లో భారత్ తరపున ప్రాతినిధ్యం..
- 60వ ఫెమీనా పోటీల్లో అన్ని రాష్ట్రాల నుంచి భామల పోటీ..
- ఉజ్జయిని సుందరికి కిరీటం..

.........వివరాలు 5లో



## హామీలిచ్చారు.. మాట తప్పారు...


- ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం..
- పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు వెంటనే విడుదల చేయాలి
- 23న క్యాబినెట్ లో చర్చించి, వెంటనే ప్రకటించాలి
- మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్



**జనపదం, హైదరాబాద్ సిటీ:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుకగా 3 శాతం కరువు భత్యం ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలను నెరవేర్చాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రభుత్వ ఉద్యోగులందరికి పెండింగ్ లో ఉన్న3డీఏలను అధికారంలోకి రాగానే తక్షణమే చెల్లిస్తామన్నారని గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు ఇచ్చే డీఏలను సకాలంలో ప్రకటించి, బకాయిలను నేరుగా ఉద్యోగస్థులకు నేరుగా చెల్లిస్తామని ......(తరువాయి 2లో)

## నేడు నాంపల్లి కోర్టుకు కేటీఆర్...

### కొండా సురేఖ కేసులో స్టేట్ మెంట్ కోసం..




**జనపదం, హైదరాబాద్ సిటీ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నేడు నాంపల్లి కోర్టుకు హాజరు కానున్నారు. మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం దావా వేసిన కేసులో ఆయన హాజరు కానున్నారు. ఆయన స్టేట్‌మెంట్‌ను ఈ నెల 18వ తేదీన రికార్డు చేయాలని కోర్టు ఆదేశించడంతో నాంపల్లి కోర్టుకు కేటీఆర్ హాజరుకానున్నారు. తనపై వివాదాస్పద వ్యాఖ్యలను కొండా సురేఖ చేసినందున ఆమెపై పరువు నష్టం దావా వేసిన విషయం తెలిసిందే.

**18వ తేదీకి వాయిదా వేయడంతో...**

దీనిపై ఈ నెల 14వ తేదీన విచారణ జరిపిన న్యాయస్థానం 18వ తేదీన స్టేట్‌మెంట్ ను రికార్డు చేయాలని చెప్పడంతో ఆయన హాజరు కావాల్సి ఉంటుంది. కేటీఆర్ తో పాటు ఈ కేసులో బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రావణ్ సాక్ష్యాలను కూడా రికార్డు చేయనున్నారు. వారు కూడా నాంపల్లి కోర్టుకు హాజరు కానున్నారు.



### ఆదివాసుల హక్కులు భీం ఫలితమే....

- జల్ జంగల్ జమీన్ నినాదంతో పోరాటం..
- మంత్రి సీతక్క..
- ఘనంగా కొమరం భీం వర్ధంతి సభ


2



### అభ్యర్థుల డిమాండ్లు పరిశీలించాలి

- అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి
- కేసులను ఉపసంహరించుకోవాలి
- అభ్యర్థులకు బీఆర్ఎస్ తరపున అండగా ఉంటాం
- గ్రూప్ 1 పరీక్షలపై బాధితులతో మాట్లాడిన కేటీఆర్

### పకడ్బందీగా జరపాలి..



- 21 నుంచి మెయిన్స్ పరీక్షలు..
- ఏర్పాట్లు సక్రమంగా జరగాలి..
- సీఎస్ శాంతికుమారి..
- కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్
- గ్రూప్ 1 ఏర్పాట్లపై సమీక్ష..

4

### తేల్చాకే.. పెట్టండి.. అభ్యర్థుల డిమాండ్..

# మెయిన్స్.. మెనీ ఇష్యూస్..

- గ్రూప్ 1 గందరగోళం..
- అభ్యర్థుల పోరుబాట
- పరీక్ష రీ షెడ్యూల్, జీవో 29ను సవరణకు డిమాండ్
- ఈనెల15న అర్థరాత్రి పోలీసుల అదుపులో అభ్యర్థులు
- గాంధీభవన్ ముట్టడి భగ్నం..
- కేటీఆర్ ను కలిసిన నిరుద్యోగులు
- ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్న కేటీఆర్
- అభ్యర్థులతో టీపీసీసీ చీఫ్ భేటీ
- సమస్యను సర్కార్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ
- మరోవైపు పరీక్ష నిర్వహణకు కొనసాగుతోన్న కసరత్తు



**జనపదం, బ్యూరో**

రాష్ట్రంలో గ్రూప్ 1 అభ్యర్థులు పోరుబాట పట్టారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలంటూ రాష్ట్ర రాజధానిలో గురువారం ఆందోళనకు దిగారు. అభ్యర్థులకు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా నిలవడంతో ఆ అంశానికి రాజకీయ రంగు అద్దుకున్నది. అభ్యర్థులతో తెలంగాణ భవన్ లో భేటీ అయిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరీక్షను వాయిదా వేసేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇటు గాంధీ భవన్ ముట్టడికి యత్నించి అరెస్టయిన అభ్యర్థులతో పార్టీ కార్యాలయంలో సమావేశమైన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వారి డిమాండ్లు, సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అభ్యర్థులు ప్రభుత్వం విడుదల చేసిన జీవో 29ను రద్దు చేసి, పాత జీవో 55 ప్రకారమే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ......(తరువాయి 4లో)


**హాల్లో జరగాల్సిన పరీక్ష.., ఆందోళనల నడుమ సాగుతున్నది. పెన్నుతో రాత రాయాల్సిన వారు.., తలరాతను మార్చండయ్యా.. అని ప్లకార్డులతో ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. వాయిదా వేస్తారో.., పాత, కొత్త దేనికదే చేస్తారోగానీ అన్యాయం చేయకండి అని వేడుకుంటున్నారు. ఏండ్ల కష్టం అడవి కాచిన వెన్నెల పాలు మాదిరిగా చేయకండని కనిపించిన నేతనల్లా., ఎదురొచ్చిన పార్టీ గడపనల్లా అభ్యర్థిస్తున్నారు. మెయిన్స్ ను మెనీ ఇష్యూలతో గందరగోళం చేయొద్దని, గ్రూప్ 1ను సాఫీగా సాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు ఆందోళనకు దిగుతున్నారు. రాష్ట్ర రాజధాని కేంద్రంగా పలు కోచింగ్ సెంటర్లలో కూస్తీ పడుతున్న వారు తమ గోడు వినిపించడానికి రోడ్లెక్కి నినదిస్తున్నారు. సర్కార్ తీరుతో సర్వస్వం కోల్పోయే ప్రమాదంలో చదువుపై కూడా ఫోకస్ పెట్టలేకపోతున్నామని వాపోతున్నారు. ఇంత జరుగుతున్న హస్తంప్రభుత్వం పట్టు విడువకపోవడం, సపోర్టుగా ఉంటామని కారు పార్టీ హామీ ఇవ్వడం., ఏర్పాట్లపై సీఎస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం ఇలా ఎవరికి వారుగా పనిలో నిమగ్నమైపోయారు.**



### ఎస్ఎల్బీసీ పూర్తికి రూట్ మ్యాప్

- సాంకేతిక మిషనరీ దిగుమతికి సర్కార్ గ్రీన్ సిగ్నల్
- టన్నెల్ పూర్తితో మహాద్భుతం
- సొరంగమార్గం నీటితో 200 కోట్ల విద్యుత్ ఖర్చులు ఆదా
- ప్రాజెక్ట్ కోసం రూ.4,637 కోట్లు విడుదల
- చెక్ డ్యామ్ ల నిర్మాణాలలో పెద్ద కుంభకోణం
- విచారణకు ఆదేశం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2



### పోలీసుల అదుపులో మావోయిస్టు అగ్రనేత.?

- కిషన్ జీ సతీమణి సుజాతగా సమాచారం
- చికిత్స నిమిత్తం హైదరాబాద్ వెళ్తుండగా అరెస్ట్
- సుజాతపైరూ. కోటి రివార్డు
- అధికారికంగా వెల్లడించని పోలీసులు

3

### ఏపీలో రిపోర్ట్ చేసిన ఐఏఎస్ లు

- క్యాట్ లోనూ, హైకోర్టులోనూ నిరాశ
- తెలంగాణ నుంచి రిలీవ్
- రేపోమాపో పోస్టింగ్స్ ఇవ్వనున్న సర్కార్

2







- మూసీ పక్కన మూడునెల్లుండండి...
- అలా చేస్తే ప్రాజెక్టును ఆపేస్తా
- విపక్ష, మిత్రపక్షాలకు సీఎం రేవంత్ సవాల్
- మీ మెదడులో మూసీ కన్నా ఎక్కువ విషం
- మూసీ పక్కన ఉండి రాజకీయాలు చేయండి
- నది పునరుజ్జీవం కోసం 33 బృందాల అధ్యయనం
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

### అద్దాలో.., అందాల కోసమో కాదు..

# మూసీ పునరుజ్జీవనం కోసమే..

**జనపదం, హైదరాబాద్ బ్యూరో :**

మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకోవాలని చూస్తోన్న విపక్ష, మిత్ర పక్ష నేతలు ఆ నది పరివాహక ప్రాంతంలో మూడు నెలల పాటు ఉండి చూపించాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. అలా చేస్తే పునరుజ్జీవ ప్రాజెక్టు ఆలోచనను విరమించుకుంటానని స్పష్టం చేశారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని, నది పునరుజ్జీవనమన్నారు. మూసీ పరివాహకంపై అధ్యయనం చేసిన 33 బృందాలు అక్కడ నివసిస్తోన్న ప్రజల దుర్భర జీవితాలపై నివేదిక ఇచ్చాయన్నారు. వారు ఇచ్చిన నివేదికలు, సాక్షాత్కరిస్తోన్న పరిస్థితులను పరిశీలించిన తర్వాత వారికి మెరుగైన జీవితం అందించాలనే నిర్ణయానికి వచ్చామన్నారు. కొందరి మెదడుల్లో మూసీలో ఉన్న మురికి కంటే ఎక్కువ విషం ఉందని, అందుకే ఈ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై ధ్వజమెత్తారు. తాము అద్దాల కోసం.. అందాల భామల కోసం పని చేయడం లేదఃన్న సీఎం రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టును చేపట్టామన్నారు. గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి మూసీ నది అభివృద్ధి, సుందరీకరణ వివరాలు వెల్లడించారు.

**1600 పైగా నివాసాలు..**

మూసీ నది గర్భంలో 1600కు పైగా నివాసాలు ఉన్నాయన్న ......(తరువాయి 2లో)

### మూసీపై ముష్టి యుద్ధం..

- సీఎం వర్సెస్ కేటీఆర్..
- నిత్యం నానుతున్న సమస్య..
- తాజాగా ముఖ్యమంత్రి సవాల్..
- నేడు వివరణ దిశగా కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్..





### ‘గ్యారెంటీ’ లేన్నట్టేనా..?

**అమలు ఇంకెన్నాళ్లు..**

- హైడ్రాతో రియల్ ఎస్టేట్ కుదేలు
- కేంద్ర నిధులపై చర్చకు సిద్ధమా
- కేంద్రం పూర్తిస్థాయిలో సాయం చేయదు
- భట్టికి ఎంపీ ఈటల సవాల్

5



### కిక్కు.. ఫసక్కు..

**మద్యం ధరల పెంపు..?**

- త్వరలోనే సర్కార్ ఆదేశాలు
- 15 శాతం వరకు ప్రతిపాదనలు
- మందుబాబులకు ఇబ్బందికర పరిస్థితులే..

4

# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

- గుంపు మేస్త్రీ అంటే ఇళ్లు కట్టేటోళ్లు.. కానీ కూలగొట్టెటోడు కాదు..
- రేవంత్ పాలనతో అందరికీ కష్టాలే..
- వైఎస్సార్, చంద్రబాబుతోనే కొట్లాడినోళ్లం పోరాటం బీఆర్ఎస్ కు కొత్తా..?
- బీఆర్ఎస్ వి ప్రతినిధుల సమావేశంలో కేటీఆర్





**జనపదం, బ్యూరో :** గుంపు మేస్త్రీ అంటే ఇళ్లు కట్టేటోడు.. కానీ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఇళ్లు కూల్చేటోడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేవంత్ సర్కార్ పై మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పరిపా లన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని, పాలన అ నుభవం లేక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మం డిపడ్డారు. దీంతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారన్నారన్నారు. నదులు ఎక్కడ ఉన్నాయో.... విప్రో చైర్మన్ ఎవరో తెలియని వ్యక్తి రేవంత్ రెడ్డి అని, అలాంటి వ్యక్తి మనకు సీఎం కావడం అత్యంత దౌర్భాగ్యమన్నారు. గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్వీ రాష్ట్ర సదస్సులో ఆయన పాల్గొన్నారు. పోరాటమనేది బీఆర్ఎస్ పార్టీకి కొత్తేమీ కాదన్నారు. తెలంగాణ కోసం కరుడుకట్టిన సమైఖ్యవాదులైలన రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు లాంటి వాళ్లతోనే కొట్లాడినోళ్లమని, కేంద్రం తలొంచి రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ ది అన్నారు. ఈ నేపథ్యంతో చిట్టి నాయుడు (రేవంత్) ఉడుత గాండ్రింపులకు ఇక్కడ భయపడే వారు ఎవరు లేరని స్పష్టం చేశారు .

**అందరికీ కష్టాలే...**

చిట్టి నాయుడు రేవంత్ పాలనలో బాధపడని వాళ్లు లేరని, ఊళ్లలో రైతులు పొట్టు పొట్టు తిడుతున్నారన్నారు. తులం బంగారం, బతుకమ్మ చీరలు ఏవి అని అడుగుతున్నారన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఆడబిడ్డలను, ఇంటి ఆడపడుచును చూసుకున్నట్టు చూసుకున్నాడని గుర్తు చేసుకుంటున్నారన్నారు. టెన్త్ పాసైతే చాలు రూ. 10వేలు, ఇంటర్ పాసైతే రూ.15వేలు, డిగ్రీ పాసైతే రూ. 25 వేలు, పీజీ పాసైతే రూ.లక్ష ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చారని, అవి ఎవరికైనా వచ్చాయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ స్కూళ్లలో చాక్‌పీస్‌లకు కూడా పైసలు లేవన్నారు. కానీ మూసీలో పారబోసేందుకు లక్షా 50 వేల కోట్లు ఉన్నాయంట అని కేటీఆర్ ధ్వజమెత్తారు. గురుకులాల అద్దె కట్టేందుకు డబ్బులు లేవు గానీ, బడా పారిశ్రామిక వేత్తలకు రూ.లక్షల కోట్లు దోచిపెడుతున్నారని ఆరోపించారు. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేసేందుకు ఏం రోగం ఈ ముఖ్యమంత్రికి అని కేటీఆర్ నిలదీశారు. 25 సార్లు ఢిల్లీకి పోయి రూ.25 పైసలు తేలేదని, కేవలం తన సీటు కాపాడుకునేందుకు హైకమాండ్ కు కప్పం, ఢిల్లీకి మూటలు సర్దేందుకే ముఖ్యమంత్రికి సమయం సరిపోతోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**అందినకాడికి దోచుకునే పాలసీ..**

పాలన అనుభవం లేకపోవడంతో రేవంత్ రెడ్డికి ఏం చేయాలో అర్థం కావడం లేదన్నారు. ఆగమాగం జగన్నాథం అన్నట్లుగా చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మళ్లీ గెలిచేది లేదని నడిచినన్నీ రోజులు నడుస్తదని ఎవరి దుకాణం వాళ్లు తెరుచుకుంటున్నారని ఆరోపించారు. అందినకాడికి దోచుకో.. అవన్నీ దాచుకో అని కాంగ్రెస్ వాళ్ల యవ్వారం ఉందన్నారు. కొన్ని పొరపాట్లు, కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన అడ్డగోలు హామీలతో బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. కేసీఆర్ సమయంలో గురుకులాల విద్యార్థులు మౌంట్ ఎవరెస్ట్ ఎక్కితే చిట్టి నాయుడు మాత్రం గురుకులాలను పాతాళంలోకి తీసుకెళ్తున్నాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణను తీసుకపోయి ఆంధ్రాలో కలపాలన్నారు. తెలంగాణలో కేసీఆర్ లేకుండా చేస్తామంటే ఏ మూర్ఖులకు ఏం చెప్పాలె అని కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. ప్రశ్నించకపోతే తెలంగాణ మూగబోతుంది. కాంగ్రెస్ వాడు ఏం చేసిన బీజేపీ వాళ్లు మాట్లాడటం లేదు. పైన జుమ్లా పీఎం ఉంటే ఇక్కడేమో హౌలా సీఎం ఉన్నాడని కేటీఆర్ విరుచుకుపడ్డారు. తెలంగాణకు కాంగ్రెస్సే కాదు. అతి ప్రమాదకరమైన పార్టీ బీజేపీ అన్నారు. మతాన్ని అడ్డంపెట్టుకొని రెచ్చగొట్టే పార్టీ బీజేపీ అని మండిపడ్డారు. మనకు ఒక్క మెడికల్, నర్సింగ్, నవోదయ పాఠశాల ఇవ్వలేదన్నారు. తెలంగాణ విద్యార్థులకు ఏం చేశారని ప్రశ్నిస్తే సమాధానం చెప్పరన్నారు.జీవో 29 వల్ల గ్రూప్ 1 అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని, గ్రూప్ 1 అభ్యర్థుల కోసం అశోక్ నగర్ పోదామని అనుకుంటే అశోక్ నగర్ చుట్టూ పోలీసులు ఉన్నారని తెలిపారు. గ్రూప్ 1అభ్యర్థులే తెలంగాణ భవన్ కు వచ్చారు.. వారికి అండగా బీఆర్ఎస్ ఉంటుందన్నారు.

**బీఆర్ఎస్వీ జెండా, బ్యానర్ ..**

రాష్ట్రంలో ప్రతి కాలేజీలో బీఆర్ఎస్వీ జెండా, బ్యానర్ ఉండాలని , ఆ విధంగా విద్యార్థులు పోరాటం చేయాలని, అప్పుడు విద్యార్థి ఉద్యమాల నుంచి వారికి భవిష్యత్తు ఉంటుందని కేటీఆర్ అన్నారు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో గెలుస్తున్నామనే ధీమానే మనల్ని కొంప ముంచిందన్నారు. మేము అంతే ధీమాలో ఉండడంతో ఓడిపోయామన్నారు. చిన్న చిన్న పొరపాట్లు చేశాం, వాటిని సవరించుకుందామన్నారు. మళ్లీ ప్రజలకు దగ్గర అవుదాం.. విద్యార్థి నాయకులదే భవిష్యత్, బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్, కేటీఆర్ దో కాదు మన అందరిదన్నారు. ఇంకో 50 నుంచి 75 ఏళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని పిలుపునిచ్చారు.

**కేసీఆర్ పాలనేశ్రీరామ రక్ష**

తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని, రాష్ట్రానికి మంచి జరిగితే మాకు మంచి జరిగినట్టే భావిస్తామని కేటీఆర్ అన్నారు. శ్రీకాంత్ చారి, యాదిరెడ్డి, ఇషాంత్ రెడ్డి లాంటి వందల మంది విద్యార్థుల త్యాగాలతో పునీతమైన నేల తెలంగాణ అని, నీళ్లు, నియామకాలు, నిధులు అనే నినాదాన్ని ప్రామాణికంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందన్నారు. ఇందులో భాగంగానే నీళ్ల రంగంలో సంపూర్ణ విజయం సాధించామన్నారు. కాళేశ్వరం పూర్తి చేశామని, పాలమూరు-రంగారెడ్డి పనులు 90 శాతం పూర్తి చేశామన్నారు. నల్గొండలో ఫ్లోరోసిస్‌ను పూర్తిగా తుడిచి వేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. తలసరి ఆదాయంలో రాష్ట్రం ఏర్పడే నాటికి మనది 14వ స్థానం లో ఉండగా, కేసీఆర్ దిగిపోయేనాటికి నంబర్ వన్‌గా నిలిచి కాలర్ ఎగరవేసుకొని పరిస్థితి వచ్చిందన్నారు. నీళ్లు, రైతుబంధు సహా భూముల విలువ పెంచ కేసీఆర్ రైతుల్లో ధీమా నింపారన్నారు. తలసరి ఆదాయంలో రాష్ట్రం ఏర్పడే నాటికి మనది 14 వ స్థానం. నీళ్లు, రైతుబంధు సహా భూముల విలువ పెంచి



## ఆర్థికాభివృద్ధికి సర్కారు కృషి

- కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి
- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి

**జనపదం, నిజామాబాద్ :** ప్రజా ప్రభుత్వంలో రైతులు ఆర్థిక వృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని సర్కారు పక్కా ప్రణాళికతో ముందుకువెళ్తోందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గురువారం బాన్సువాడ మండలం తాడ్కోల్, బీర్కూర్ మండలంలో సొసైటీ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటలను విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులను ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని, అయితే ప్రతిపక్ష పార్టీలు రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. రైతులు గతంలో ఎన్నడూ లేనివిధంగా రుణమాఫీ జరిగిందనే సంగతి తెలుసుకోవాలన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని విడతలవారీగా రుణమాఫీ చేసినప్పటికీ, కొంతమంది రైతులకు బ్యాంక్ అకౌంట్, పాస్ బుక్ తేడాల వల్ల కొద్దిగా ఆలస్యమైందని త్వరలోనే ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, సొసైటీ అధ్యక్షుడు గంగుల గంగారాం, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఖలేక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అసద్ బిన్ మోసిన్, పిట్ల శ్రీధర్, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బీర్కూర్ మండల అధ్యక్షుడు శంకర్, బీర్కూర్ సొసైటీ అధ్యక్షుడు గాంధీ, బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, గుడల నగేష్, నార్ల సురేష్, మాజీ ఎంపీపీలు రఘు విజయ్ ప్రకాష్, ఎజాస్, కౌన్సిలర్ హకీమ్, మాజీ సర్పంచ్ కుమ్మరి సాయిలు, డైరెక్టర్ సాయిలు, గౌస్, అందే రమేష్, సలీం, మాజీ సర్పంచ్ సానేపు గంగారాం, సురేష్, పట్టణ అధ్యక్షుడు రాములు , మాజీ ఉపసర్పంచ్ నబీ, వాహబ్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు .




## కాళేశ్వరంలో ఘనంగా గోదావరి హారతి

**జనపదం, కాళేశ్వరం :** గోదావరి నది హారతి కార్యక్రమాన్ని కాళేశ్వరంలో పెద్ద ఎత్తున చేరుకున్న భక్తుల మధ్య అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి నాడు కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో గోదావరి నదికి హారతి నిర్వహించేలా అధికారులు ఇటీవల చర్యలు తీసుకున్నారు. ఈ విషయం భక్తులకు తెలియడంతో గోదావరి హారతి కార్యక్రమానికి పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై కాళేశ్వరంలో ప్రదోషకాల పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. గోదావరి హారతి కార్యక్రమంలో కరీంనగర్ అన్నమయ్య సేవా సమితి సభ్యులు, భూపాలపల్లి భక్తి సేవా సమితి సభ్యులు, మహిళలు గ్రామస్తులతో పాటు ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో మావోయిస్టు అగ్రనేత.?

**సుజాతపైరూ. కోటి రివార్డు**

జనపదం, బ్యూరో : మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు, దివంగత అగ్రనేత కిషన్ జీ సతీమణి సుజాతను తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 67ఏళ్ల సుజాత వైద్యచికిత్స నిమిత్తం హైదరాబాద్ కు వెళ్తుండగా పక్కా సమాచారంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. మావోయిస్ట్ దివంగత అగ్రనేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ సతీమణి మవోయిస్టు పార్టీ మహిళా అగ్రనేత సుజాత అలియాస్ కల్పనను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పెద్దపల్లి జిల్లాకు చెందిన మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ అప్పట్లో ఒక సంచలనం. కిషన్ జీ స్వస్థలం పెద్దపల్లి జిల్లా. ఆయన సోదరుడు సైతం మావోయిస్ట్ పార్టీలో కేంద్ర కమిటీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం అతను అజ్ఞాతంలో ఉన్నారు. సుజాత కూడా మావోయిస్టు పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. కిషన్‌జీ కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్న సమయంలో అప్పటి కేంద్ర ప్రభుత్వానికి, హోంమంత్రి చిదంబరానికి నేరుగా సవాల్ విసిరిన మావోయిస్టుగా సంచలనం సృష్టించారు. ఆపై 2011లో పశ్చిమ బెంగాల్ జార్‌గ్రామ్‌లోని బురిషోల్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత పోలీసులు సుజాత కోసం వెతుకుతున్నట్లు తెలియవచ్చింది. తాజాగా ఆమెను తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు సుజాత అలియాస్ కల్పన అలియాస్ మైనా అలియాస్ పద్మ అలియాస్ ఝాన్సీని తెలంగాణ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. 67 ఏళ్ల వయసులో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు సుజాత. అయితే ట్రీట్మెంట్ కోసం బస్తర్ అడవులను వీడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీదుగా హైదరాబాద్ కు వస్తున్న క్రమంలో పక్కాగా అందిన సమాచారంతో జిల్లాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఆమెను కొత్తగూడెంలో పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఆపై సుజాతను పోలీసులు హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అయితే పోలీసు అధికారులు మాత్రం దీని గురించి ఏ విషయం చెప్పడంలేదు. ఇదంతా తప్పుడు ప్రచారమని వారు అంటున్నారు. తాము ఎవరినీ అదుపులోకి తీసుకోలేదని.. అదంతా మీడియా ప్రచారమని అంటున్నారు. దీంతో చాలా మందిలో ఉత్కంఠ నెలకొంది. ఆమెపై రూ. కోటి రివార్డు కూడా ఉంది. మరోపక్క మహబూబాబాద్ బస్టాండ్‌లో ఆమెను అరెస్ట్ చేసినట్లు కొందరు చెప్పుకొస్తున్నారు.



**లొంగుబాటుకు ప్రయత్నాలు ..**

సుజాత వయోభారంతో లొంగిపోవాలని నిర్ణయించుకున్నారని మరోపక్క వార్తలు వస్తున్నాయి. అందువల్లే ఆమె సొంత జిల్లా అయిన మహబూబ్ నగరకు చేరుకుని అక్కడ తనకున్న పరిచయాల ద్వారా లొంగిపోయేందుకు ప్రయత్నించారనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి. అంతేకాకుండా ఇటీవల దండకారణ్యం, అయూజ్ మద్ అడవుల్లో పోలీసులు, భద్రతాదళాల నిర్బంధం పెరిగిపోయింది. అలాంటి సమయంలో వయోభారం, అనారోగ్యం సమస్యలతో ఇబ్బంది పడుతున్న సుజాత లొంగిపోవడానికి నిర్ణయించకున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే సుజాతకు సంబంధించిన పక్కా సమాచారం రెండురోజుల కిందటే పోలీసులకు అందినట్లు తెలుస్తోంది. సుజాత 43 ఏళ్లు నక్సలైట్/మావోయిస్టు పార్టీల్లో పని చేశారు. మహబూబ్ నగర్ కు చెందిన సుజాత డిగ్రీ చేయడానికి హైదరాబాద్ కు వచ్చినప్పుడు రాడికల్ స్టూడెంట్ యూనియన్ తో పరిచయమైంది. ఈ క్రమంగా విప్లవ భావాల వైపు ఆకర్షితురాలైంది. ఆమెతో పాటు మరో ఇద్దరు కూడా విప్లవబాట పట్టి అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ ఇద్దరు మహిళలు ఇప్పటికే వివిధ ఎన్ కౌంటర్లలో చనిపోయారు.

## అందరిపై పెద్దమ్మ ఆశీస్సులు ఉండాలి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..



**జనపదం, సిద్దిపేట :** పెద్దమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలంలోని దీపాయంపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన దేవాలయాన్ని సందర్శించారు. మొదట ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి కి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తల్లిని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం పాడి పంటలతో సస్యశ్యామలంగా మారి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెంది ముందుకు సాగాలని ఆయన వేడుకున్నారు. అనంతరం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి పునర్నిర్మాణ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రత స్కీమ్

- భద్రత ప్రమాద భీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**జనపదం, నల్గొండ :** సూర్యాపేట జిల్లా అర్మ్డ్ రిజర్వ్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ సైదులు ఆకాల మరణం చెందగా, పోలీసు భద్రత స్కీమ్ ద్వారా వచ్చిన రూ.8 లక్షల చెక్కును గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందని, భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసటగా ఉందన్నారు. కాగా జిల్లా హోంగార్డు విభాగంలో పని చేస్తున్న శ్రీనివాస్, గౌస్ పాషా, సక్రు నాయక్ ఇటీవల మరణించగా, వీరి కుటుంబ సభ్యులకు హోంగార్డు కుటుంబాల సంక్షేమంలో భాగంగా ఆర్థిక చేయూతగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ నగదు చెక్కులు అందించారు. ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమం నందు ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డీ ఎస్ పీ నరసింహచారి, ఏవో మంజు భార్గవి, పోలీసు సంక్షేమ మంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్, ఆర్ ఐలు నారాయణ రాజు, నరసింహ, ఆర్ఎస్ ఐ అశోక్ పాల్గొన్నారు.




## నేటి మేకిన్ ఇండియా స్ఫూర్తి ప్రదాత సూరి భగవంతం

- ఆయన పేరున పోస్టల్ స్టాంప్ తేవాలి
- ఓయూలో సూరి భగవంతం ఎక్సలెన్స్ అవార్డుల పంపిణీ
- హాజరైన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి

**జనపదం, హైదరాబాద్ :** డాక్టర్ సూరి భగవంతం స్ఫూర్తితోనే భారతదేశం రక్షణ రంగంలో స్వయం సమృద్ధిని సాధించిందని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి పేర్కొన్నారు. ఆయన పేరిట పోస్టల్ స్టాంప్ తీసుకువాల్సిన అవస రం ఉందని అభిప్రాయపడ్డారు. అందు కు తాను కేంద్రాన్ని అభ్యర్థిస్తానని చెప్పారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీలోని దూర విద్యా కేం ద్రం ఆడిటోరియంలో జరిగిన సూరి భగవంతం 115 వ జన్మదినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశం ఒకప్పుడు రక్షణ రంగ పరికరాల కోసం విదేశాలపై ఆధారపడి ఉండే దని, అయితే జవహర్లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు డాక్టర్ సూరి భగవంతం ప్రేరణ తోనే సొంతంగా రక్షణ పరికరాలను తయారు చేసుకోవడం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ లో డీఆర్డీవో, డీఆర్డీ ఎల్ వంటి సంస్థలు, రక్షణ రంగ లేబరేటరీలు ఏర్పాటు కోసం డాక్టర్ సూరి భగవంతం ఎంతో కృషి చేశారన్నారు. అలాగే బెంగళూరులో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా కూడా ఆయన ఆ సంస్థకే వన్నె తెచ్చారన్నా రు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొ ఫెసర్ గా., వైస్ ఛాన్స్ లర్ గా పనిచేసిన డాక్టర్ సూరి భగవంతం అప్ప ట్లోనే భౌతిక శాస్త్రంలో పరిశోధనలకు శ్రీకారం చుట్టారని ఓయూ రిజిస్ట్రా ర్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ చెప్పారు. నేటికి అదే స్ఫూర్తి వర్సిటీలో కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, డీఆర్డీవో మాజీ చైర్మన్., రక్షణ మంత్రికి శాస్త్ర సాంకేతిక మాజీ సలహాదారు డాక్టర్ జి .సతీష్ రెడ్డి, డీఆర్డీవో రిటైర్డ్ డైరెక్టర్ భుజంగరావు, హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి., డీఆర్డీవో డైరెక్కర్ జనరల్ డాక్టర్ వి.రాజబాబు., నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్., ఇంటెలిజెంట్ డిజైన్ సీఈవో రవి నిమ్మగడ్డ, రివి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్. మోచర్ల శశిభూషణ్ శాస్త్రవేత్తలు., విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో ఐటీ రైడ్స్..

- గూగి ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్, అన్విత బిల్డర్స్ కార్పొరేట్ కార్యాలయాల్లో సోదాలు
- ఏకకాలంలో 30 చోట్ల దాడులు

**జనపదం, హైదరాబాద్ :** హైదరాబాద్ కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ గూగి ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్, అన్విత బిల్డర్స్ కార్పొరేట్ కార్యాలయాలు, ఇళ్లపై ఆదాయ పన్ను శాఖ గురువారం దాడులు నిర్వహించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, జూబ్లీహిల్స్, రాయదుర్గం, చైతన్యపురి, మలక్ పేట, కొల్లూరు ప్రాంతాల్లో మొత్తం 30 చోట్ల ఏకకాలంలో దాడులు నిర్వహించిన ఐటీ అధికారులు.. వారి వ్యాపారాల్లో భాగస్వాములైన వ్యక్తుల నివాసాలు, కార్యాలయాలపై దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో గూగీ ప్రాపర్టీస్ కు చెందిన అసెంబ్లీ ఎన్నికల్లో మలక్ పేట నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. అలాగే అన్విత బిల్డర్స్ అధినేత బొప్పరాజు శ్రీనివాసు అచ్యుతరావు ఇంట్లో, విజయవాడకు చెందిన రియల్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేశారు. 40 అధికారుల బృందాలు గుగి ప్రాపర్టీ చెందిన 15 చోట్ల దాడులు నిర్వహించాయి,

## దేవాలయాలపై కాదు.. విశ్వాసాల మీద జరిగిన దాడి

- ఎంపీ ఈటల రాజేందర్
- చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ



**జనపదం, ఖమ్మం :** ఇటీవల భాగ్యనగరంలో ఓ ఆలయం పై జరిగిన ఘటను కొందరు ఆకతాయి చర్యగా భావిస్తున్నారని, ఆషామాషీగా తీసిపడేస్తున్నారని, ఇది కేవలం ఆలయం పై మాత్రమే కాదు మన విశ్వాసాల మీద జరిగిన దాడి వంటిదని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఖమ్మం నగరంలోని ఏడో డివిజన్ పరిధిలోని ఖానాపురం ప్రాంతంలో గురువారం చత్రపతి శివాజీ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇది క్షమించరాని నేరమని, ఏ మతం కూడా మరో మతం మీద దాడి చేయడానికి ఒప్పుకోదని, పోలీసులు నిందితులపై ఉక్కు పాదం మోపాలన్నారు. భారతీయ సంస్కృతి , సాంప్రదాయానికి నిలువెత్తు రూపం వీర శివాజీ , ఆయన విగ్రహం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. చత్రపతి శివాజీ వంటి వీర పురుషుడి గురించి భావితరాలకు ఒక సందేశం, ఒక స్ఫూర్తిగా ఈ విగ్రహం నిలుస్తుందన్నారు. అనేక మతాలకు భారతదేశం నిలయమని, ఇక్కడ అత్యధిక శాతం హిందువులు ఉన్నారని , కొంతమంది పిడికెడు మంది వ్యక్తులు ఈ దేశంలో అశాంతి రగిలించడానికి , విషపు బీజాలు నాటడానికి ప్రయత్నాలు చేస్తున్నారని , వీటిపై కూడా పోలీసులు దృష్టి సారించాలని సూచించారు. కొంతమంది నాయకులు , కొన్ని పార్టీలు ఆలయం పై దాడి లాంటి ఉన్మాద చర్యలకు వాసటగా నిలుస్తున్నారని, ప్రశాంత వాతావరణంకు మారుపేరుగా ఉన్న భాగ్యనగరంలో ఇలాంటి చర్యలు అశాంతి ప్రభలే ప్రమాదాన్ని కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర ఇలాంటి విషయాలపై సంపూర్ణ సమాచారముందని , తగిన సమయంలో తగిన విధంగా స్పందించడం ఉంటుందని హెచ్చరించారు. విశిష్ట అతిథిగా ప్రముఖ డాక్టర్ శీలం పాపారావు, స్థానిక కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, ఖానాపురం కు సంబంధించిన వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పార్టీలతీతంగా శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హర్యానా సీఎంగా సైనీ ప్రమాణం



- వరుసగా రెండో సారి పీఠం..
- హాజరైన ప్రముఖులు..

జనపదం, న్యూఢిల్లీ : హర్యానాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. భారతీయ జనతా పార్టీ వరుసగా మూడోసారి అధికారం చేపట్టింది. ముఖ్యమంత్రిగా బీసీ నేత నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం చేశారు. హర్యానా సీఎంగా ఆయన వరుసగా రెండోసారి ప్రమాణం చేశారు. సైనీతో గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణం చేయించారు. సైనీతోపాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. పంచకులలోని సెక్టార్ 5లో గల దసరా గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, మనోహర్ లాల్ ఖట్టర్, నితిన్ గడ్కరీ, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, కీలక నేతలు హాజరయ్యారు. అంతకు ముందు సీఎంగా ఉన్న మనోహర్ లాల్ ఖట్టర్‌ను తొలగించిన బీజేపీ మార్చిలో సైనీని ముఖ్యమంత్రిగా చేసింది. ఆయన నాయకత్వంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 90 సీట్లకు 48 స్థానాల్లో బీజేపీ విజయం సాధించగా, విపక్ష కాంగ్రెస్ 37 సీట్లకే పరిమితమైంది.

## కల్తీ మద్యానికి 24 మంది బలి..

### బిహార్‌లో ఘటన..



జనపదం, సివాన్ : బిహార్ రాష్ట్రంలో కల్తీ మద్యం మరోసారి కలకలం సృష్టిస్తోంది. రాష్ట్రంలోని సరన్, సివాన్ జిల్లాల్లో కల్తీ మద్యం సేవించి 24 మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యధికంగా సివాన్ జిల్లాలో ఏకంగా 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు సివాన్ ఎస్పీ అమితేష్ కుమార్ తెలిపారు. దాదాపు 15 మంది అస్వస్థతకు గురి కాగా వారిని పాట్నాలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు సరన్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు చాప్రా ఎస్పీ కుమార్ ఆషిశ్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు సిట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈమేరకు ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. అందులో ముగ్గుర్ని ఇప్పటికే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు వెల్లడించారు. సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వం 2016లో మద్యం అమ్మకాలు, వినియోగంపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయినా బ్లాక్ మార్కెట్‌లో అక్రమంగా మద్యం దందా కొనసాగుతూనే ఉన్నది. కల్తీ మద్యం తాగి ప్రజలు మరణిస్తున్న ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఏటా పదుల సంఖ్యలో ప్రజలు ఈ మద్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు.



# అభ్యర్థుల డిమాండ్లు పరిశీలించాలి

- అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి
- కేసులను ఉపసంహరించుకోవాలి
- అభ్యర్థులకు బీఆర్ఎస్ తరఫున అండగా ఉంటాం
- గ్రూప్ 1 పరీక్షలపై బాధితులతో మాట్లాడిన కేటీఆర్



**జనపదం, హైదరాబాద్ సిటీ:** గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్స్ ను రీషెడ్యూల్ చేయాలని కోరుతున్న అభ్యర్థుల డిమాండ్ ను సానుకూలంగా పరిశీలించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. అభ్యర్థులే ఎగ్జామ్ ను రీ షెడ్యూల్ చేయాలని కోరినప్పటికీ ప్రభుత్వం ఎందుకు మొండి పట్టుదలకు పోతోందని ప్రశ్నించారు. ఎగ్జామ్స్ రీ షెడ్యూల్ చేయాలంటూ అశోక్ నగర్ లో ఆందోళన చేపట్టిన అభ్యర్థులను అరెస్ట్ చేయటాన్ని ఈ సందర్భంగా ఆయన ఖండించారు. తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలన్నారు.

గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్స్ ను రీషెడ్యూల్ చేయాలంటూ పోరాటం చేస్తున్న అభ్యర్థులతో తెలంగాణ భవన్ లో గురువారం కేటీఆర్ సమావేశమయ్యారు. తమకు అండగా నిలవాలంటూ గ్రూప్ వన్ మెయిన్స్ అభ్యర్థులు ట్విట్టర్ లో కోరటంతో తెలంగాణ భవన్ లో వారితో కేటీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాన ప్రతిపక్షంగా గ్రూప్ వన్ మెయిన్స్ అభ్యర్థుల పోరాటానికి అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. వారికి కావాల్సిన న్యాయ సహాయాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎగ్జామ్స్ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తోన్న మొండి వైఖరిని అభ్యర్థులు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబర్ 29 రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. రిజర్వేషన్ల విషయంలోనూ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. గ్రూప్ వన్ మెయిన్స్ కు సంబంధించి దాదాపు 22 కేసులు కోర్టులో ఉన్నప్పటికీ ప్రభుత్వం మొండిగా పరీక్షలు నిర్వహించాలని చూస్తోందని కేటీఆర్ కు వివరించారు. తాము సుప్రీంకోర్టుకు వెళ్తే కోర్టు కచ్చితంగా ఎగ్జామ్స్ రద్దు చేస్తుందన్నారు. రద్దయ్యే ఎగ్జామ్స్ నిర్వహించటం సరికాదని చెబుతున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తుందన్నారు. న్యాయపరమైన సమస్యలన్నీ తీరిన తర్వాతే ఎగ్జామ్స్ నిర్వహించాలని కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవటం లేదంటూ అభ్యర్థులు తమ ఆవేదనను కేటీఆర్ కు చెప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ పరంగా వారికి అండగా ఉంటామని కేటీఆర్ ధైర్యం చెప్పారు. న్యాయపరంగా కావాల్సిన సాయం అందిస్తామన్నారు. అదే విధంగా ఎగ్జామ్స్ ను రీ షెడ్యూల్ చేసేందుకు ప్రభుత్వం ఒత్తిడి పెంచుతామని చెప్పారు.

## తేల్చాకే.. పెట్టండి.. అభ్యర్థుల డిమాండ్..

**జనపదం, హైదరాబాద్ సిటీ:** గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 21 నుంచి 27 వ తేదీ వరకు నిర్వహించనున్నేపథ్యంలో ఈ పరీక్షల నిర్వహణపై సీఎస్ శాంతికుమారి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నీకోలస్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు హాజరయ్యారు. మరోవైపు తమ డిమాండ్లను పట్టించుకోని ప్రభుత్వం తీరుపై అభ్యర్థులు మండిపడుతున్నారు. ఓ వైపు తాము ఆందోళనలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం పరీక్షల నిర్వహణకు సిద్ధమవడం దారుణమన్నారు. జీవో 29, జీవో 55పై ఎటూ తేల్చకుండా, తప్పుడు ప్రశ్నల అంశాన్ని పరిష్కరించకుండా ఆగమేఘాల మీద గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికమో? కాదో? చెప్పకుండా ప్రశ్నల్లో తప్పులు దొర్లకుండా పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇవ్వకుండా పరీక్ష ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. తెలుగు అనువాదం సరిగ్గా ఇస్తారా? లేదా? చెప్పకుండా పరీక్షలు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే గ్రూప్-2, 3 పరీక్షలు పెట్టలనుకోవడం కూడా నిరుద్యోగులను నిండా ముంచడమేనని మండిపడ్డారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షపై సుమారు 33 కేసులు దాఖలయ్యాయని, అవన్నీ పరిష్కారమైన తర్వాతే మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు 2011లోనూ నిర్వహించి రద్దు చేశారని, 2016లో తిరిగి నిర్వహించారని గుర్తుచేశారు. మెయిన్స్ పరీక్షల్లోనూ ఇలాంటి ఘటనాలు పునరావృతం కాకుండా చూడాలని చెప్పారు. గ్రూప్-1 పరీక్ష ప్రిలిమ్స్ లో అన్ని ప్రశ్నలూ తప్పుల తడకలేనని, 150 ప్రశ్నలకు 20 ప్రశ్నలు తప్పుగా వచ్చాయని గుర్తుచేశారు. ఈ కేసులన్నీ పరిష్కరించిన తర్వాతే మెయిన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# పకడ్బందీగా జరపాలి..

- 21 నుంచి మెయిన్స్ పరీక్షలు..
- ఏర్పాట్లు సక్రమంగా జరగాలి..
- సీఎస్ శాంతికుమారి..
- కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్
- గ్రూప్ 1 ఏర్పాట్లపై సమీక్ష..



**జనపదం, హైదరాబాద్:** ఈనెల 21 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు జరిగే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో గురువారం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం నుండి కమిషన్ ఛైర్మన్ డా.మహేందర్ రెడ్డి, సభ్యులు పాల్గొనగా, సచివాలయం నుండి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముషారఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతుండగా, దీనికోసం 46 పరీక్షా కేంద్రాలను హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలు నిర్వహించే అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు, విస్తృత స్థాయిలో సీనియర్ అధికారులతో పర్యవేక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్లు నేరుగా ఈ పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తారని, సంబంధిత పోలీస్ కమిషనర్లు కూడా బందోబస్తు ఏర్పాట్లను చేపడుతారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఏవిధమైన స్వల్ప ఘటనలు జరుగకుండా అత్యంత అప్రమత్తంగా ఈ పరీక్షల నిర్వహణా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ డా.ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 2011 సంవత్సరం అనంతరం గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని, కొన్ని సంవత్సరాల అనంతరం జరిగే ఈ పరీక్షల నిర్వహణలో ప్రతీ అంశంలోనూ అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా ఆక్టివ్ గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని, ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి అన్నారు. గ్రూప్ -1 జరిగే అన్ని పరీక్షా కేంద్రాల వద్ద విస్తృతమైన బందోబస్తు తోపాటు పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేందుకు అన్ని చర్యలు చేపట్టామని డీజీపీ జితేందర్ తెలిపారు.

కార్యదర్శి నవీన్ నికోలస్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 8 , రంగారెడ్డి జిల్లాలో 11 , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 మొత్తం 46 కేంద్రాలలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీ లను ఏర్పాటు చేసి, కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ప్రతి స్టెప్ లోనూ కచ్చితమైన నియమ నిబంధనలు పాటించేలా స్పష్టమైన మార్గదర్శకాలు అందచేశామని తెలిపారు.

### తప్పకుండా పాటించాల్సిందే..

పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకై ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు, మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే 85 శాతం అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకున్నారని తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా ఒక గంటను అదనంగా కేటాయిస్తున్నట్టు చెప్పారు. ఎవరికైతే పరీక్ష రాయడానికి సహాయకులు (స్క్రైబ్ ) అవసరమో, ఆ అభ్యర్థుల హాల్ టికెట్లపై ప్రత్యేకంగా పేర్కొనడం జరిగిందని, స్క్రైబ్ ల సహాయంతో పరీక్షలు వ్రాసే వారికి ప్రత్యేకంగా 4 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి వెల్లడించారు. అన్నిపరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ తెలిపారు. నిరంతరం విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు చేపట్టినట్లు, ఇందుకు ముగ్గురు సీఈలు పర్యవేక్షిస్తారని ఎస్ పీడీసీఎల్ ఎండీ ముషారఫ్ అలీ అన్నారు. అన్ని కేంద్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# మెయిన్స్.. మెనీ ఇష్యూస్..



(**మొదటిపేజీ తరువాయి**) తీసుకున్న ఈ నిర్ణయంతో పాత నోటిఫికేషన్ ఇచ్చిన 503 పోస్టుల్లో కొత్త అభ్యర్థులకూ అవకాశాలు కల్పిస్తే పోటీ పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాత నోటిఫికేషన్ తో 60 పోస్టులు మాత్రమే పెంచిన ప్రభుత్వం కొత్త అభ్యర్థులకూ అవకాశం కల్పిస్తే తమకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. కావాలంటే పెంచిన 60 పోస్టులతో (503 పాత పోస్టులు మినహాయించి) మరో నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. జీవో 29, రిజర్వేషన్ అంశాలు కోర్టు కేసుల్లో పెండింగ్ లో ఉన్నందున వాటిని పరిష్కరించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని కోరారు. అభ్యర్థుల సమస్యలు విన్న మహేశ్ కుమార్ గౌడ్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదే సమయంలో నిరుద్యోగ అభ్యర్థులను రెచ్చగొడుతున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మండిపడ్డారు. రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న మీరు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో శ్వేతపత్రం విడుదల చేయాలని కేటీఆర్ ను డిమాండ్ చేశారు. కేటీఆర్ నిరుద్యోగులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే డీఎస్సీ, వైద్యారోగ్యశాఖ, గ్రూప్స్, పోలీసు శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.

**అర్ధరాత్రి ఆందోళనలు..**
**అదుపులోకి అభ్యర్థులు**

జీవో 29ను వెంటనే సవరించి పరీక్షలు జరపాలని డిమాండ్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు గురువారం గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ నెల 16 అర్ధరాత్రి నుంచే హైదరాబాద్ అశోక్ నగర్‌లో ఆందోళనలు ప్రారంభించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని అభ్యర్థులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో అశోక్‌నగర్ ప్రాంతంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అభ్యర్థులు రోడ్లు బ్లాక్ చేయడంతో భారీగా వాహనాలు నిలిచిపోయి వాహనదారులు అవస్థలు పడ్డారు. ఓ వైపు ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్ పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు పూర్తి చేస్తుంటే మరోవైపు ఆ పరీక్షలు వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన చేపట్టడంతో చర్చకు దారితీసింది. తమ డిమాండ్లు పరిష్కరించకుండా పరీక్ష నిర్వహించ వద్దని రాత్రి అశోక్ నగర్ వద్ద పెద్ద ఎత్తున అభ్యర్థులు ఆందోళన చేపట్టగా గురువారం గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో గాంధీ భవన్ వైపు వచ్చేందుకు ప్రయత్నించిన అభ్యర్థులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గురువారం మధ్యాహ్నం వారితో చర్చలు జరిపి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు తెలంగాణ భవన్ లో కేటీఆర్ తో భేటీ అయిన అభ్యర్థులు పరీక్ష రద్దయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



# కిక్కు.. ఫసక్కు..

- మద్యం ధరల పెంపు..?
- త్వరలోనే సర్కార్ ఆదేశాలు
- 15 శాతం వరకు ప్రతిపాదనలు
- మందుబాబులకు ఇబ్బందికర పరిస్థితులే..

**జనపదం, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రంలోని మందుబాబులకు షాక్ ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైనట్టు తెలుస్తోంది. త్వరలోనే మద్యం ధరలకు భారీగా పెంచేందుకు పావులు కదుపుతున్నట్టు సమాచారం అందుతోంది. అందులో ముఖ్యంగా బీర్ల ధరలను గట్టిగానే పెంచనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రానికి బీర్లు సరఫరా చేసే.. ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను సర్కార్ రెండేళ్లకు ఒకసారి పెంచుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఈసారి వివిధ రకాల బ్రాండ్ల మీద 20 రూపాయల నుంచి 150 వరకు పెంచాలని బ్రూవరీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరినట్టు సమాచారం. ఈ మేరకు త్వరలోనే బీర్ల ధరల పెంపుపై రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

అయితే, ప్రభుత్వం తీసుకోనున్న నిర్ణయంతో మద్యం ధరలు సుమారు 15 శాతం వరకు పెరిగే అవకాశం కనిపిస్తుంది. ఒకవేళ మద్యం ధరలను 15 శాతం పెంచితే ఎక్సైజ్ శాఖను ప్రస్తుతం వచ్చే ఆదాయం కంటే అదనంగా మరో 5 వేల కోట్లు వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం మద్యం అమ్మకాల ద్వారా వస్తున్న ఆదాయాన్ని మరో రూ.5318 కోట్లు పెంచాలని ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకే.. ధరల పెంపు ప్రక్రియ సాగుతోందన్న ప్రచారం కూడా జరుగుతోంది.

రాష్ట్రంలో మొత్తం 2260 మద్యం దుకాణాలు ఉండగా.. 1171 బార్లు కూడా ఉన్నాయి. వీటన్నింటికీ.. రాష్ట్రంలో ఉన్న 6 బ్రూవరీల నుంచి బీర్లు సరఫరా అవుతుంటాయి. వీటన్నింటికీ సరఫరా చేసేందుకు ఈ 6 బ్రూవరీల నుంచి ప్రతి ఏటా 88 కోట్ల లీటర్ల బీరు ఉత్పత్తి అవుతోంది. ప్రతి సంవత్సరం దసరా పండుగ సమయంలో మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయి. ఈసారి 10 రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకు పైగా మద్యాన్ని మందుబాబులు తాగేశారు. అందులో ముఖ్యంగా.. 17.59 లక్షల బీర్ల కేసులు అమ్మకాలు జరిగినట్టు తెలుస్తోంది.

ఇక, మద్యం ధరలు పెరిగితే మద్యంప్రియుల జేబులకు గట్టిగానే చిల్లులు పడనున్నాయి. ఇప్పటికే మద్యం ధరలను ప్రతిసారి పెంచుతూ పోతున్న విషయం తెలిసిందే. మద్యం అమ్మకాలతో ప్రభుత్వం ఖాజానాకు భారీ ఆదాయం వస్తుందన్న కారణంతో ప్రభుత్వాలు మద్యం ధరలకు ప్రతిసారి గట్టిగానే పెంచుతుండటం గమనార్హం. మద్యం ధరలు పెరుగుతుండటంతో చాల మంది ప్రజలు ఛీప్ లిక్కర్‌కు అలవాటు పడుతున్నారు. ఇదే అసరాగా చేసుకుని లిక్కర్ కల్తీరాయుళ్లు కూడా గట్టిగానే సొమ్ము చేసుకుంటూ ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.



# 23న రాష్ట్ర కేబినెట్ భేటీ

- రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, హైడ్రా..
- మూసీ ప్రక్షాళన కీలకాంశాలు

**జనపదం, హైదరాబాద్ బ్యూరో:** దాదాపు 33 రోజుల తర్వాత రాష్ట్ర మంత్రి వర్గ సమావేశాన్ని నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 23న రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ భేటీ కానుంది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. అయితే, ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం హైడ్రా, మూసీ ప్రక్షాళన అంశాలు చర్చనీయాంశంగా మారగా.. వీటితో పాటు ఎన్నికల్లో ఇచ్చిన పలు హామీల అమలుపై కూడా రాష్ట్రంలో చర్చనడుస్తోంది. దీంతో ఈ మంత్రివర్గ సమావేశంలో కీలక అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకోనున్నారని భావిస్తున్నారు. ఇటీవల తీవ్ర చర్చనీయాంశంగా మారిన హైడ్రా ఏర్పాటును హైకోర్టు సమర్థించటం, ఇప్పటికే హైడ్రాకు చట్టబద్ధత కల్పించటం లాంటి అంశాలతో పాటు మూసీ ప్రక్షాళన విషయంలో ఎలా ముందుకెళ్లాలి అనే అంశంపై ఈ భేటీలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. మరోవైపు రానున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా కేబినెట్ చర్చించే అవకాశం ఉందని సమాచారం.

**రైతు భరోసాపై..!**

రాష్ట్రంలోని రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రైతు భరోసాపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి.. కీలక నిర్ణయం వెలువరించనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే రైతు భరోసా విధివిధానాలు రూపొందించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వివిధ వర్గాలతో చర్చలు జరిపిన కేబినెట్ సబ్ కమిటీ.. రైతు భరోసా విధివిధానాలు ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై కేబినెట్‌లో చర్చించి రైతు భరోసా గైడ్ లైన్స్ విడుదల చేసి.. అన్నదాతలకు శుభవార్త అందించే అవకాశం ఉందని సమాచారం. త్వరలోనే రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించిన విషయం తెలిసిందే. వీటితోపాటుగా ఇదే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కూడా చేస్తామంటూ మంత్రులు ప్రకటిస్తున్న నేపథ్యంలో దీనిపై కూడా తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని కూడా సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ కేబినెట్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.


Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082.
Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com





Read Share Follow janapadam @janapadam #janapadam



## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అరెస్ట్ కు వారెంట్

- నవంబర్ 18లోగా హాజరుపరచాలని క్రైమ్ ట్రైబ్యునల్ ఆదేశం

**జనపదం, న్యూఢిల్లీ :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు 45 మందిపై బంగ్లాదేశ్ ఇంటర్నేషన్ క్రైమ్ ట్రైబ్యునల్ గురువారం అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. అరెస్టు వారెంట్లు జారీ అయిన వారిలో అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు సైతం ఉన్నారు. విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో జరిగిన మారణహోమం, ఇతర నేరారోపణలపై క్రైమ్ ట్రైబ్యునల్‌లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన రెండు పిటిషన్లపై జస్టిస్ మహ్మద్ గోలం ముర్తాజా మజుందార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని చీఫ్ ప్రాసిక్యూటర్ మహ్మద్ తాజుల్ ఇస్లాం వెల్లడించారు. నవంబర్ 18లోగా షేక్ హసీనా సహా మొత్తం 46 మందిని అరెస్ట్ చేసి హాజరుపరచాలని ధర్మాసనం అధికారులను ఆదేశించింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమం హింసాత్మకంగా సాగిన విషయం తెలిసిందే. ఉద్యమాన్ని అణిచివేసేందుకు షేక్ హసీనా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విద్యార్థి నేతలు ఆరోపించా రు. హింసాత్మక ఘటనలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నిరసనలు మరింత ఉధృతం కావడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చారు. ఆమె ప్రస్తుతం భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు. హసీనా రాజీనామా తర్వాత నోబెల్ గ్రహీత, ఆర్థిక వేత్త మొహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమంలో హింసకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నది.




## లేఆఫ్స్ ప్రకటించిన మెటా

**జనపదం, న్యూఢిల్లీ :** టెక్ రంగంలో లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి సమయంలో మొదలైన లేఆఫ్స్ సంస్కృతి ఇప్పటికీ కొనసాగుతోంది. తొలుత మాంద్యం భయాలతో ఉద్యోగులను ఎడాపెడా పీకేసిన సంస్థలు.. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా ఫేస్‌బుక్ మాతృసంస్థ అయిన మెటా మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, రియాలిటీ ల్యాబ్స్ కోసం పనిచేస్తున్న టీమ్‌లతో సహా మెటా వర్స్ అంతటా లే ఆఫ్స్‌ను ప్రకటించింది. అయితే, ఎంత మంది ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం సంస్థ వెల్లడించలేదు. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్.. వంటి వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనున్నట్లు తెలుస్తోంది. కాగా, మెటా ఇప్పటికే పలుసార్లు ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 2022లో ఏకంగా 11 వేల మందిపై వేటు వేసింది. ఇక గతేడాది రెండు విడతల్లో సుమారు 10 వేల మందిని ఇంటికి సాగనంపింది. ఇప్పుడు తాజాగా మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధం కావడం టెక్ ఉద్యోగులను కలవరానికి గురి చేస్తోంది. లేఆఫ్స్ గురించి ఇప్పటికే సదరు ఉద్యోగులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. కంపెనీ సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో భాగంగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




## 1,200 కోట్ల కుంభకోణం దర్యాప్తులో ఫోర్జరీ..

### ఐపీఎస్ అధికారిణిపై సీబీఐ కేసు

**జనపదం, ముంబై :** భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపీఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సీఐడీ దర్యాప్తులో ఇది బయటపడింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ.1,200 కోట్ల కుంభకోణం వెలుగుచూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేర విభాగం డీసీపీగా ఉన్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు. అయితే ఒకే రోజు ఒకే నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదుదారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించడంలో ఆమె ప్రమేయం ఉన్నట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. దీంతో సీఐడీ నివేదిక ఆధారంగా ఈ వ్యవహారంపై కేసు నమోదు చేయాలని పూణె పోలీసులను మహారాష్ట్ర హోంశాఖ ఆదేశించింది. మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సీబీఐకి బదిలీ చేశారు. దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, చీటింగ్ కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సీబీఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120-బీ, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.




# మూసీ ప్రక్షాళన ప్రతిష్టాత్మకం..

- సందేహాల నివృత్తికి శ్రీకారం..
- అనుమానాలు అక్కర్లేదని హామీ..
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరాల వెల్లడి

**జనపదం, హైదరాబాద్ సిటీ:** మూసీ ప్రక్షాళనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ప్రభుత్వం.. ప్రతిపక్ష చేస్తున్న ఆరోపణలు, సృష్టిస్తున్న అపోహలను నివృత్తి చేసేందుకు శ్రీకారం చుట్టింది. దీనికి సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్‌ను వేదికగా చేసుకున్నారు. సుధీర్ఘమైన ఈ ప్రెస్‌మీట్ పూర్తిగా మూసీపైనే సాగింది. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని వివరిస్తూనే, ప్రతిపక్ష పార్టీ బీఆరెస్ చేస్తున్న ఆరోపణలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. ఇందులో అందరినీ మమేకం చేసే ప్రయత్నం చేశారు. మీడియా కూడా ఈ విషయంలో తప్పుదోవ పట్టిందన్నారాయన. ప్రతిపక్షాలను కూడా నిలదీస్తూనే , ప్రశ్నిస్తూనే మూసీ బాధితుల జీవితాల్లో వెలుగులు రావడం మీకు ఇష్టం లేదా అని ఆయన చర్చకు తెర తీశారు.

**ప్రతిపక్షాలకు గడువు..**

రెండు రోజులు .. అంటే ఈ శనివారం వరకు ప్రతిపక్షాలకు ఆయన గడువిచ్చాడు. మీ సలహాల ◌మీటీ, ప్రభుత్వం ఇంకా ఏమీ చేయాలి..? అనే విషయాలపై నిర్మాణాత్మక సూచనలు ఇవ్వండని ఆయన పిలుపునిచ్చి వారిని ఇరకాటంలో పెట్టినట్టు చేశారు. మీడియాను కూడా సీఎం రేవంత్‌రెడ్డి నిలదీసినంత పని చేశారు. మీరు కూడా దీనిపై ఇన్విస్టిగేషన్ చేయండి.. సూచనలివ్వండి.. తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుందని వారిలో కూడా చర్చకు తెరతీశారు రేవంత్. ఇక ఇది కేటీఆర్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నట్టుగా లక్షన్నర కోట్ల ప్రాజెక్టు కాదని, 141 కోట్ల రూపాయలతో ఇదంతా చేసి చూపెడతమ◌న్నారు. ప్రపంచంలోనే పేరెకగన్న ఐదుక పెంనీలను మూసీ పునరుజ్జీవం కోసం వినియోగించుకుంటున్నామని, వాటి నేపథ్యాన్ని చరిత్రను వివరించారాయన.

**డీపీఆర్ కు సమయం..**

ఏడాదిన్నర పాటు ఈ ప్రాజెక్టులు డీపీఆర్ రూపొందించేందుకే టైమ్ తీసుకుంటారని, ఐదేండ్ల పాటు మూసీ పునరుజ్జీవం సాగుతుందన్నారు. దీనిపై చర్చకు అన్ని పార్టీల నేతలను ఆహ్వానించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను కూడా ఏర్పాటు చేయిస్తానని, న్యాయ కోవిదుల సలహాలు తీసుకుని రాష్ట్ర ఎంపీలను కూడా భాగస్వామ్యం చేయిస్తానని కూడా అన్నారు. మూసీ పునరుజ్జీవం ద్వారా టూరిజం డెవలప్మెంట్ అవుతుందని, తద్వారా ఆదాయం పెరుగుతుందన్నారు. ఆదాయం పెరిగినప్పుడే ప్రభుత్వానికి సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు వీలవుతుందని కూడా క్లారిటీ ఇచ్చారు ఈ వేదికగా. త్వరలో మీడియా సంపాదకులతో కూడా ఈ విషయమై భేటీ అవుతానని,వారి సలహాలు తీసుకుంటాన్నన్నారు.

**అందరి సలహాలు..**

మంత్రుల సబ్ కమిటీ వేసి పర్యావరణ వేత్తల సలహాలు కూడా తీసుకుంటానన్నారు. రాజకీయ నాయకులంతా ఈ కేబినెట్ సబ్ కమిటీలో తమ అభిప్రాయాలు వెల్లడించవచ్చన్నారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను నిరాశ్రయులను , అనాథలను చేయడం తమ ఉద్దేశ్యం అసలే కాదన్నారు. వారికి మంచి జీవితాలు ప్రసాదించడంతో పాటు పరిహారం, ఉపాధి కల్పించడమే లక్ష్యమన్నారు.

## ఐఏఎఫ్, ఆర్మీ దంపతుల ఆత్మహత్య

వేర్వేరుగా యత్నంచిన వైనం..

**జనపదం, న్యూఢిల్లీ :** ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్), ఆర్మీ అధికారులైన భార్యాభర్తలు ఒకే రోజున వేర్వేరు ప్రాంతాల్లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. తన భర్తతోపాటు తన మృతదేహానికి కలిసి అంత్యక్రియలు నిర్వహించాలని ఆర్మీ అధికారిణి అయిన భార్య సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ప్రేమ వివాహం చేసుకున్న ఈ జంట ఆత్మహత్యకు పాల్పడంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బీహార్‌లోని నలంద జిల్లాకు చెందిన 32 ఏళ్ల దీన్ దయాళ్ దీప్, ఐఏఎఫ్‌లో ఫ్లైట్ లెఫ్టినెంట్. ఉత్తరప్రదేశ్ ఆగ్రాలోని ఖేరియా ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. రాజస్థాన్‌కు చెందిన ఆర్మీ కెప్టెన్ రేణు తన్వర్ ఆగ్రాలోని మిలిటరీ హాస్పిటల్‌లో పనిచేస్తున్నది. మిలిటరీకి చెందిన వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆగ్రా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ క్వాటర్స్‌లో భార్యాభర్తలు నివసిస్తున్నారు. అయితే అక్టోబర్14న రాత్రి సహోద్యోగులతో కలిసి డిన్నర్ చేసిన ఫ్లైట్ లెఫ్టినెంట్ దీన్ దయాళ్ దీప్ తన క్వాటర్స్‌కు వెళ్లి నిద్రించాడు. మరునాడు ఉదయం అతడు నిద్ర నుంచి లేవకపోవడంతో ఎయిర్‌ఫోర్స్ అధికారులు తలుపు పగులగొట్టి లోనికి వెళ్లి చూశారు. అతడు సూసైడ్ చేసుకున్నట్లు గమనించి ఆగ్రా పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతడి నివాసంలో ఎలాంటి సూసైడ్ నోట్ లభించలేదని పోలీసులు తెలిపారు. మరోవైపు దీన్ దయాళ్ దీప్ భార్య అయిన ఆర్మీ కెప్టెన్ రేణు తన్వర్, తన తల్లి కౌశల్యకు వైద్య చికిత్స కోసం సోదరుడు సుమిత్‌తో కలిసి అక్టోబర్ 14న ఢిల్లీ చేరుకున్నది. ఆర్మీ కంటోన్మెంట్ గెస్ట్ హౌస్‌లో వారు బస చేశారు. తల్లి, సోదరుడు ఢిల్లీ ఎయిమ్స్‌కు వెళ్లగా కంటోన్మెంట్ గెస్ట్ హౌస్‌లో ఒంటరిగా ఉన్న రేణు తన్వర్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త, తన మృతదేహాలకు కలిసి అంత్యక్రియలు నిర్వహించాలని సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ అధికారులు ఢిల్లీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మిలిటరీలో అధికారులైన భార్యాభర్తలు ఒకే రోజు వేర్వేరు ప్రాంతాల్లో ఆత్మహత్యలకు పాల్పడటంపై ఢిల్లీ, ఆగ్రా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 'గ్యారెంటీ' లేనట్టేనా.?

- అమలు ఇంకెన్నాళ్లు?
- హైడ్రాతో రియల్ ఎస్టేట్ కుదేలు
- కేంద్ర నిధులపై చర్చకు సిద్ధమా ..
- కేంద్రం పూర్తి స్థాయిలో సాయం చేయదు
- భట్టికి ఎంపీ ఈటల సవాల్

**జనపదం, ఖమ్మం:** ఆరు గ్యారంటీలలో ఒక్క ఉచిత బస్సు ప్రయాణమే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మల్కాజ్ గిరి ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ ఆరోపించారు. గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన పర్యటించారు. మొదట ఖమ్మం నగరంలో ఛత్రపతి శివాజీ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో ఖానాపురం గ్రామంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, డాక్టర్ శీలం పాపారావు నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల మాట్లాడారు. రుణమాఫీ ఎప్పుడు చేస్తారో ఒక క్లారిటీ లేదన్నారు. ప్రజలను భయపెట్టడానికి హైడ్రాను తీసుకొచ్చారని, దీంతో రియల్ ఎస్టేట్ రంగం వెనకబడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అడిగితే ప్రతి పక్షాలపై ఎదురు దాడి చేస్తున్నారని మండిపడ్డారు. వరదల వల్ల వ్యవసాయ భూములు ఇసుక మేటలు, కౌలు రైతు సాయం తదితర సమస్యలతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంటే, వారికి ఎలాంటి సహాయం అందలేదన్నారు. ఖమ్మం మున్నేటి బాధితులకు కూడా పూర్తిస్థాయిలో పరిహారం అందలేదన్నారు. ప్రభుత్వంలో కీలక శాఖలో ఉన్న జిల్లా లోని ముగ్గురు మంత్రులు ఇక్కడ ఉన్న బాధితులకు న్యాయం జరగలేదన్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించడానికి ఎంత కాలం పడుతుందని ప్రశ్నించారు. విపత్తుల సమయంలో ఆయా రాష్ట్రాలను బట్టి కేంద్ర సహాయం ఉంటుందని.. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఏపీ , తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సాయం చేసిందన్నారు. తెలంగాణపై ఎలాంటి వివక్షత లేదని అన్నారు. కేంద్రం పూర్తి స్థాయిలో సాయం చేయదని, రాష్ట్ర ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాలన్నారు. కేంద్ర పథకాలు, జాతీయ రహదారి కోసం కోట్ల రూపాయలను రాష్ట్రానికి అందజేస్తుందన్నారు. రాష్ట్రానికి కేంద్ర నిధులపై ఇదే జిల్లాకు చెందిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. ఈటెల వెంట బీజేపీ నేతలు డాక్టర్ పాపారావు, తాండ్ర వినోద రావు, సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


## 134 పరుగుల ఆధిక్యంలో న్యూజిలాండ్

- సొంతగడ్డపై టీమిండియా చెత్త రికార్డు..
- 44 పరుగులకే ఆల్‌అవుట్

**జనపదం, బెంగళూరు:** టీమ్ ఇండియాతో జరుగుతున్న మ్యాచ్లో న్యూజిలాండ్ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. తొలుత బంతితో అదరగొట్టి మొదటి ఇన్నింగ్లో భారత జట్టును 44 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్.. తర్వాత బ్యాటింగ్లోనూ సత్తాచాటుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (22 బ్యాటింగ్), డారిల్ మిచెల్ (14 బ్యాటింగ్) నాటౌట్గా క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం న్యూజిలాండ్ 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఓపెనర్ డేవాన్ కాన్వే (91, 105 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సులు) దూకుడుగా ఆడి శతకం ముంగిట పెవిలియన్ చేరాడు. విల్ యంగ్ (33), టామ్ లాథమ్ (15) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, అశ్విన్ తలో వికెట్ పడగొట్టారు. కాన్వే ఆరంభం నుంచే దూకుడుగా ఆడగా.. టామ్ లాథమ్ అతడికి సహకరించాడు. లాథమ్ను కుల్దీప్ యాదవ్ వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో 67 పరుగుల వద్ద కివీస్ మొదటి వికెట్ కోల్పోయింది. తర్వాత విల్ యంగ్తో కలిసి కాన్వే ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. విల్ యంగ్ను జడేజా ఔట్ చేయడంతో 75 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే అశ్విన్ బౌలింగ్లో కాన్వే రివర్స్ స్విప్ షాట్ ఆడబోయి క్లీన్బౌల్డ్ అయ్యాడు.

**భారత్ 44 పరుగులకే ఆలౌట్**

తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా 44 పరుగులకే కుప్పకూలింది. స్వదేశంలో టీమిండియాకిదే అత్యల్ప స్కోరు. రిషబ్ పంత్ (20), యశస్వి జైస్వాల్ (13) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. రోహిత్ శర్మ, కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా డకౌటయ్యారు. మ్యాట్ హెన్రీ (15/5), విలియం ఓరౌర్కీ (4/22) టీమ్ ఇండియా పతనాన్ని శాసించారు. టిమ్ సౌథీ ఒక వికెట్ తీశాడు. భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ గాయం కారణంగా మైదానం వీడాడు. కివీస్ ఇన్నింగ్స్ 37 ఓవర్ను జడేజా వేశాడు. ఈ ఓవర్లో చివరి బంతికి కాన్వే షాట్ ఆడేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఈ క్రమంలో బంతి ఆఫ్ స్టంప్ మీదుగా వెళ్లి పంత్ మోకాలికి తగిలింది. దీంతో అతడు నొప్పితో విలవిల్లాడాడు. ఫిజియోలు వచ్చి పంత్కు చికిత్స అందించారు. అయితే, బాధ తాళలేక అతడు మైదానాన్ని వీడాడు. అనంతరం ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు.





## మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్

- మిస్ వరల్డ్ లో భారత్ తరపున ప్రాతినిధ్యం..
- 60వ ఫెమీనా పోటీల్లో అన్ని రాష్ట్రాల నుంచి భామల పోటీ..
- ఉజ్జయిని సుందరికి కిరీటం..

**జనపదం, ముంబై:** ఫెమీనా మిస్ ఇండియా వరల్డ్ 2024 పోటీల్లో మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన నిఖితా పోర్వాల్ విజేతగా నిలిచి కిరీటం దక్కించుకుంది. దాద్రా అండ్ నాగర్ హవేలికి చెందిన రేఖా పాండే, గుజరాత్‌కు చెందిన ఆయుషి ధోలకియా వరసగా ఫస్ట్, సెకండ్ రన్నరప్‌లుగా నిలిచారు. 60వ ఫెమీనా మిస్ ఇండియా పోటీల్లో భాగంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అందాల భామలు పోటీపడ్డారు. కేవలం తమ అందాలతోనే కాదు, ప్రతిభతోనూ జడ్జిల నుంచి ప్రశంసలు అందుకున్నారు. నిఖిత ఫ్యాషన్, టాలెంట్, వ్యక్తిత్వ ఆధారిత రౌండ్లలో మెరుగైన ప్రదర్శన కనబరిచి 30 మందిని వెనక్కి నెట్టి కిరీటాన్ని దక్కించుకుంది. ఫెమీనా మిస్ ఇండియాగా నిలవడంపై నిఖిత మాట్లాడుతూ.. ఆ అనుభూతిని వర్ణించలేనని, ఇదంతా ఇప్పటికీ నమ్మలేకపోతున్నాని చెప్పింది. విజేతగా నిలవడానికి ముందు తాను అనుభవించిన టెన్షన్ మాటల్లో చెప్పలేనని పేర్కొంది. తన తల్లి దండ్రులు కళ్లలోని ఆనందం చూసి గర్వంగా ఉందని తెలిపింది. తన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైందని, సాధించాల్సింది ఇంకా ఎంతో ఉందని చెప్పింది. మిస్ ఇండియాగా ఎంపికైన నిఖిత మిస్ వరల్డ్ పోటీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించనుంది.



## టికెట్ బుకింగ్ వ్యవధి తగ్గింపు

### రైల్వేశాఖ కీలక నిర్ణయం

**జనపదం,న్యూఢిల్లీ :** భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకున్నది. రైల్వే టికెట్ల అడ్వాన్స్ టికెట్ రిజర్వేషన్ వ్యవధిని తగ్గించింది. ఇప్పటి వరకు ముందస్తు రిజర్వేషన్‌కు 120 రోజుల గడువు ఉన్నది. దీన్ని 60 రోజులకు తగ్గించింది. ఈ కొత్త నిబంధన నవంబర్ ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. అంతకు ముందు చేసుకున్న టికెట్ల బుకింగ్‌పై ఎలాంటి ప్రభావం ఉండదని రైల్వేశాఖ ప్రకటించింది. అక్టోబర్ 31 వరకు చేసిన అన్ని బుకింగ్స్ అలాగే ఉంటాయని చెప్పింది. విదేశీ పర్యాటకులకు 365 రోజుల పరిమితిలో ఎలాంటి మార్పు ఉండబోదని రైల్వే మంత్రిత్వ శాఖ పేర్కొంది. రైల్వే శాఖ ప్రకటన నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లో ఐఆర్‌సీటీసీ పతనమయ్యాయి. 2.2శాతం తగ్గి రూ.867.60 వద్ద ట్రేడవుతున్నాయి. తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్ తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్ల విషయంలో ఎలాంటి మార్పులు ఉండవని.. ముందస్తు రిజర్వేషన్ ఇప్పటికే తక్కువ కాల పరిమితి ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. దేశంలోనే అతిపెద్ద ప్రజా రవాణా వ్యవస్థ భారతీయ రైల్వే. నిత్యం లక్షల మంది రైల్వేలో ప్రయాణిస్తుంటారు. ఏటా 30 నుంచి 35కోట్ల మంది రైల్వేలో ప్రయాణిస్తుంటారని అంచనా. టికెట్ ధర తక్కువ, భద్రతను దృష్టిలో పెట్టుకొని ఎక్కువ మంది రైలు ప్రయాణానికే మొగ్గు చూపుతుంటారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారంతా ముందస్తుగా టికెట్లను రిజర్వేషన్ చేసుకుంటారు. ప్రస్తుతం 120 రోజుల వరకు ముందస్తుగా టికెట్ బుక్ చేసుకునేందుకు అవకాశం ఉండేది. ప్రస్తుతం దీన్ని 60 రోజులకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది.





## సల్మాన్ హత్యకు కుట్ర కేసులో మరొకరి అరెస్ట్

**జనపదం, న్యూఢిల్లీ :** బాలీవుడ్ స్టార్ నటుడు సల్మాన్ ఖాన్ హత్యకు కుట్ర కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. హర్యానాలోని పానిపట్ లో అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వ్యక్తిని సుఖాగా పోలీసులు గుర్తించారు. 1998 కృష్ణ జింక కేసు నుంచి సల్మాన్ ఖాన్.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ టార్గెట్ జాబితాలో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఈ గ్యాంగ్ నుంచి సల్మాన్ అనేక సార్లు హత్య బెదిరింపులు ఎదుర్కొన్నాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో కూడా గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద కాల్పుల ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. మోటారు బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు సల్మాన్ ఇంటి ముందు నాలుగు రౌండ్లు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. ఇక ఈ కేసును దర్యాప్తు చేస్తున్న క్రమంలోనే జూన్‌లో మరోసారి సల్మాన్ హత్యకు కుట్ర జరిగింది. పన్వేల్ ఫామ్‌హౌస్ నుంచి ఇంటికి వెళ్తున్న మార్గంలో సల్మాన్‌పై దాడి చేయాలని ఈ గ్యాంగ్ ప్లాన్ చేసినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తు చే పట్టారు. ఈ కేసులోనే తాజాగా అరెస్ట్ జరిగింది. ఇక ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. పోలీసులు దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సల్మాన్ హత్యకు బిష్ణోయ్ గ్యాంగ్ పక్కా ప్లానింగ్‌తో వ్యవహరిస్తోందని పోలీసులు ఛార్జిషీట్‌లో ప్రస్తావించారు. పంజాబీ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య తరహాలోనే కారులో సల్మాన్‌ను హత్య చేయాలని నిర్ణయించినట్లు పోలీసులు గుర్తించారు. రూ.25 లక్షల ఒప్పందం ప్రకారం సల్మాన్‌ను హత్య చేయాలనుకున్నారని, ఆగస్ట్ 2023 నుంచి ఏప్రిల్ 2024 వరకు ఈ హత్య ప్రణాళికను రూపొందించారని పోలీసులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. నటుడి హత్యకు మోడ్రన్ వెపన్స్ కొనుగోలుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే నిందితుల ముఠా ఏకే-47, ఎం16, ఏకే-92 తుపాకులు, హై-కాలిబర్ ఆయుధాలు వంటి అధునాతన మారణాయుధాలను పొరుగు దేశం పాకిస్థాన్ నుంచి కొనుగోలు చేయాలని భావించారని పోలీసులు పేర్కొన్నారు. సల్మాన్ హత్య కుట్రలో భాగంగా సల్మాన్ ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాలు, బాంద్రాలోని నివాసం సహా షూటింగ్ ప్రదేశాల్లో బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన సుమారు 70 మంది రెక్కీ నిర్వహిస్తూ.. నటుడి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నట్లు విచారణలో తేలింది.

## పౌరసత్వ చట్టంలోని సెక్షన్-ఎ రాజ్యాంగబద్ధమే..

### సమర్థించిన సుప్రీంకోర్టు..



**జనపదం, న్యూఢిల్లీ :** పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్‌ఏ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ జేబీ పా ర్దివాలా, జస్టిస్ మనోమిశ్రా ధర్మాసనం 4:1 మెజారిటీతో రాజ్యాంగ బద్ధతను సమర్థిస్తూ గురువారం తీర్పును వెలువరించింది. అయితే, న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్దివాలా మాత్రమే రాజ్యాంగ విరుద్ధమంటూ అభిప్రాయం వ్యక్తం చే శారు. విదేశీయులను భారత పౌరులుగా గుర్తించినా.. పదేళ్ల వరకు ఓటేసే హక్కు ఉండదన్నారు. బంగ్లాదేశ్ (గతంలో తూర్పు పాకిస్థాన్) నుంచి శరణార్థుల రాక అసోం జనాభా సమతౌల్యతను తీవ్రంగా ప్రభావితం చేసిదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ రాష్ట్రంలోని అసలైన నివాసితుల రాజకీ య, సాంస్కృతిక హక్కులను ఉల్లంఘించిందని పిటిషన్లు ఆరోపించారు. విచా రణ సందర్భంగా సీజేఐ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అసోం అకార్డ్ రాజకీయ పరిష్కారమని.. సెక్షన్-6ఏ అనేది చట్టబద్ధమైన మార్గమని పేర్కొన్నారు. నిబంధనలు రూపొందించేందుకు మెజార్టీతో కూడిన పార్లమెంట్‌కు ఆ శక్తి ఉందన్నారు. మా నవీయ ఆందోళనలను పరిష్కరించడంతోపాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత సెక్షన్‌కు ఉందని ఇందులో కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదేనన్నారు. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసిందని, బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని చెబుతోందని.. ఈ సెక్షన్ అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదని.. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదని సీజేఐ వ్యాఖ్యానించారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్6ఏ మేరకు 1966 జనవరి నుంచి 1971 మార్చి 25లోపు అసోంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోవచ్చు. ఈ రూల్‌ని 1985లో అసోం అర్డ్ తర్వాత తీసుకువచ్చారు. అసోంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించినవారితో కేంద్రప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ఇది. దీని చట్టబద్ధతపై అసోంలోని కొన్ని స్థానిక గ్రూపులు సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనతో పాటు రాజకీయ హక్కులను హరించడమేనని ఆయా గ్రూపులు వాదించాయి.